MUHAMMAD THE MAN OF PEACE
(Telugu)

# ముహమ్మద్ ఒక శాంతిదూత

మూలం:
మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం:ఎం.డి.ఆఖిల్ అలి

# ముహమ్మద్

# ఒక

# శాంతి దూత

-మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం: ఎం.డి. ఆఖిల్ అలి

# MUHAMMAD THE MAN OF PEACE
(Telugu)

# ముహమ్మద్ ఒక శాంతి దూత

Telugu Translation by
**Mohammad Akhil Ali**
Contact:98488 20154
Mail:infoakhil1970@gmail.com

No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language

**First Edition: 2022**
**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india
Published by :
**Goodword Books**
Hyder Manzil, G. Floor,
H.No. 12-2-717/1/31/8,
Sapthagiri Colony,
Pillar No. 84, Mehadipatnam,
Hyderabad - 500028
Ph : +91-7032641415, 9246294664
E-mail : hyd.goodword@gmail.com
**Contact : 9394003049, 9573522690**
see our complete catalogue at
Wed : www.goodwordbooks.com

# విషయ సూచిక

01. ముందు మాట....................................................................01

02. ఇస్లాంలో శాంతి...............................................................02

03. ఖురాన్ గ్రంథంలో శాంతి.....................................................03

04. ఋషీశ్వరుడైన ముహమ్మద్ ఒక శాంత మూర్తి...........................05

05. ప్రవక్తవారి నాయకత్వంలో సైనిక కార్యకలాపాలు.......................05

06. ఋషీశ్వరుని ఉధ్యమం (MISSION).......................................08

07. వాస్తవ కోణం....................................................................09

08. చివరిగా (ప్రముఖుల అభిప్రాయాలు).......................................13

# నా అభిప్రాయం

ఇటీవలి కాలంలో ముస్లిం సమాజానికి చెందిన కొందరు పండితుల తప్పుడు వ్యాఖ్యానాల కారణంగా తలెత్తిన తీవ్రవాద పోకడలపై తన కలంతో జిహాద్ చేసిన శాంతి మూర్తి కీ.శే శ్రీ మౌలానా వహీదుద్దీన్ ఖాన్. ఈయన విశ్వవాఖ్యాత ఇస్లామీయా పండితులు మరియు తత్వవేత్త, బహుగ్రంథ రచయిత, Peace ambassador, పద్మశ్రీ అనే పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సత్కరింపబడిన భరతమాత ముద్దుబిడ్డ.

మౌలానా రాసిన “Muhammad the man of Peace” అనే ఆంగ్ల పుస్తకాన్ని నేను “ముహమ్మద్ ఒక శాంత మూర్తి” అనే పేరుతో తెలుగు అనువాదం చేసాను. ఈ చిరుపుస్తకం ఎనిమిది ప్రధాన శీర్షికలతో కొనసాగింది.

ఒక ముస్లిం ఏవిధంగా ఉండాలి?, ఇస్లాం సందేశం కేవలం శాంతి సందేశం మాత్రమే, ప్రవక్త ముహమ్మద్ వారి కొందరు వీరాభిమానులు ఏవిధంగా ప్రవక్తవారిని ఒక యుద్ధవీరునిగా చూపించబోయి, చివరకు ఆయనను ఇతరుల దృష్టిలో ఒక యుద్ధోన్మాదిగా చేసేసారో అనే ఇత్యాది విషయాలు చాలా విపులంగా వివరించారు మౌలానా వహీదుద్దీన్ ఖాన్ గారు.

మహామేధావులు, తత్వవేత్తలు, ఏవిధంగా ఋషీశ్వరుడైన ముహమ్మద్‌ను కొనియాడారో, అతని గొప్పతనం ఏమిటో అనే విషయాలు కూడా ఈ చిరుపుస్తకంలో పొందుపరచటం జరిగింది.

**-అనువాదకుడు**

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన సర్వేశ్వరుని పేరుతో

# ప్రవక్త ముహమ్మద్ ఒక శాంత మూర్తి

## ముందు మాట

తమను తాము ముస్లింలుగా పిలవబడే కొన్ని చిన్నచిన్న వర్గాల ప్రజల అసహన మరియు హింసాత్మక తీవ్రవాద ధోరణుల వలన ఇస్లాం ధర్మం ఒక హింసాయుతమైన మతంగా ప్రస్తుత కాలంలో అతి విస్తృతంగా ప్రచారం చేయబడుతుంది. ఈ విధమైన హింసాత్మక ప్రవర్తన వల్లనే తమ లక్ష్యం నెరవేరగలదని ఈ వర్గాలు కూడా ప్రచారం చేస్తున్నాయి. ఏమైనప్పటికీ ఇది అవాస్తవం.

తమకుతాము ముస్లింలుగా పిలవబడే ఒక చిన్న వర్గం ఏదైతే ఉందో, దాని పనులను బట్టిగాని, దాని ప్రవర్తనను బట్టిగాని ఇస్లాం ధర్మానికి ఆ పేరు రాలేదు. ఇస్లాం అనేది విశ్వాసాల మరియు నైతికతలకు సంబంధించిన ఒక జీవన విధానం. ఎవరైతే ఈ విశ్వాసాలను, నైతికతను కలిగి ఉంటారో,

వారు ముస్లింలుగా పరిగణింపబడతారు. అలాంటప్పుడు ముస్లింల ప్రవర్తనను ఇస్లామీ సిద్ధాంతాల ఆధారంగానే తీర్పుచేయాలి తప్ప, వారి ప్రవర్తనను బట్టి ఇస్లాంను అంచనా వేయకూడదు.

ఎవరైనా సరే, తాము ముస్లింలమని చెప్పుకుంటూ, హింసాయుత కార్య కలాపాలకు పాల్పడితే, దానికి వారే బాధ్యులు తప్ప, వారు అనుసరిస్తున్న ధర్మానికి ఏమాత్రం సంబంధంలేదు. వారి కార్యకలాపాలను ఇస్లామీ కార్య కలాపాలుగా చెప్పుకుంటున్నప్పటికీ, వారి ప్రవర్తన మట్టుకు ఇస్లామీ ప్రవర్తన కాజాలదు.

## ఇస్లాంలో శాంతి

ఇస్లాం అనే పదం 'సిల్మ్' అనే అరబిమూలం నుండి తీసుకోబడిన పదం. సిల్మ్ అనే ఈ మూలపదం మరియు ఇస్లాం అనే పదం, ఈ రెండూ శాంతి అనే అర్థాన్నే ఇస్తున్నాయి. ఇస్లాం యొక్క సమస్త బోధనలు కూడా ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో ఈ సిద్ధాంతంపైనే ఆధారపడి ఉన్నాయి. ప్రవక్త ముహమ్మద్(స) వారి బోధనల ప్రకారం 'ఇస్లాం శాంతి అయివుంది' అలాగే 'దేవుడు శాంతిమయుడు అయిఉన్నాడు' అని. *(అల్ బుఖారి).* మరొక ప్రవక్త ప్రవచనం ప్రకారం ఎవని నోటి వలనగాని, చేతుల వలనగాని ప్రజలు క్షేమంగా ఉంటారో, అతడే ముస్లిం అని. ఖురాన్ ప్రకారం దేవుని అనేక గుణగణాలలో 'అస్-సలామ్' (అంటే శాంతి మరియు రక్షణ) అనే

గుణం కూడా ఉంది. అంటే దేవుడు శాంతికి ప్రతిరూపం అని అర్థం. ఖురాన్ ప్రకారం దైవ మార్గదర్శకత్వం అనేది ఈ 'శాంతి బాట'తో అనుసంధానమై ఉంది. (5:16)

ఇస్లాం మరియు ఇతర మతాలన్నీ కూడా స్వర్గాన్ని ప్రతి మనిషి యొక్క అంతిమ లక్ష్యంగా మరియు శాస్వతంగా ఉండే స్థలంగా పేర్కొన్నాయి. ఈ స్వర్గాన్ని ఖురాన్ గ్రంథం 'శాంతి నిలయం'గా పేర్కొంది (10:25) అలాగే స్వర్గవాసులు కూడా ఒకరినొకరు 'మీకు శాంతి కలుగునుగాక!' అని దీవించు కొంటుంటారు. ఇది ఒక ఆదర్శప్రాయమైన సమాజానికి ఒక నిదర్శనం అని కూడా చెప్పవచ్చు.

శాంతి అనేది ఇస్లాంలో సాధారణమైన విషయమైతే, యుద్ధం అనేది మినహాయింపుతో కూడుకున్నది. ఈ విషయాన్నే ఇస్లాం మరియు ప్రవక్త(స) వారి ప్రబోధనలు ధృవీకరిస్తున్నాయి. ఒక హదీసు ప్రకారం దేవుడు సాత్వికతని ఆమోదించినట్లు కఠినత్వాన్ని ఆమోదించడు. అంటే శాంతియుతమైన వ్యవహారం హింసకన్నా ఎంతో స్పష్టమైన ఆధిక్యతను కలిగి ఉంటుంది.

## ఖురాన్ గ్రంథంలో శాంతి

నిశ్శందేహంగా ఖురాన్ శాంతియుతమైన ఒక గ్రంథం. ఇది యుద్ధం మరియు హింసాయుతమైన గ్రంథం ఎంతమాత్రం కాదు. ఈవిషయం మనం

దాని ప్రత్యక్ష మరియు పరోక్ష సంభాషణల ద్వారా గ్రహించగలం. దాని ప్రథమ పిలుపే ‘దయామయుడు, కరుణామయుడు అయిన దేవుని పేరుతో’ అని ఉంటుంది. ఈ వాక్యం ఖురాన్‌లో నూటపద్నాల్గు సార్లు పునరావృతం చేయబడింది. దీని ప్రకారం దేవుని అత్యంత గొప్ప గుణం ఈ కరుణ అనేదే అని మనకు అర్ధమౌతుంది. ఈ ఖురాన్ గ్రంథం యొక్క మొత్తం అంశం కేవలం దేవుని కరుణతోనే నిండి ఉంటుంది.

పరిణామంరిత్యా కూడా శాంతిమార్గం అనేది ఝగడాలకన్నా గొడవలకన్నా ఎంతో ఉత్తమమైనది. దేవుడు మానవుల కొరకు నిర్ధేశించిన చట్టం కూడా సయోధ్య ద్వారానే విజయం లభిస్తుంది తప్ప, హింసాత్మక చర్యల ద్వారా కాదు అని చెబుతుంది. ఋషీశ్వరుడైన ముహమ్మద్ వారి సాధారణమైన విధానం ఎల్లప్పుడు కూడా సులువైన మార్గాన్నే ఎన్నుకునేవారు అని ఆయన సతీమణి ఆయిషా వారు చెప్పారు. *(అల్-బుఖారి).* ఘర్షణాత్మక వ్యవహారం కన్నా నిశ్శందేహంగా ఘర్షణరహిత వ్యవహారమే ఎంతో సులువైనది.

దెబ్బకు దెబ్బ అనే పద్దతి కష్టతరమైనది అయితే, అదే దెబ్బను సహన స్థైర్యాలతో ఎదుర్కొనటం అనే పద్దతి చాలా సులువైన పద్దతి. తీవ్రవాదం అనేది మృధుత్వం కన్నా ఎంతో కష్టతరమైన విషయం. మనకు కావలసిన ఫలితాలు రావాలంటే శాంతిని ఆశ్రయించటమే ఎంతో ఉత్తమమైన విధానం.

## ఋషీశ్వరుడైన ముహమ్మద్ ఒక శాంత మూర్తి

ఋషీశ్వరుడైన ముహమ్మద్‌పై ఏ ధర్మమైతే అవతరించిందో మరియు ఏ ప్రవక్త జీవితమైతే ఒక ఆదర్శప్రాయమైందో దాని పేరే ఇస్లాం అంటే. ప్రవక్త ముహమ్మద్ వారు శాంతిని ప్రబోధించిన సందేశహరుడే తప్ప హింసను ప్రోత్సహించిన ప్రవక్తకాదు. ఖురాన్ గ్రంథం ఆయనగారిని 'మానవ జాతికి ఒక కారుణ్యం' అని కొనియాడింది.

ఆయనగారు సంపూర్ణంగా ఒక శాంతికాముకుడు. ఆయనగారి స్వభావం ఎంత ఉన్నతమైనదంటే, ఒక పసివాని పేరు 'హరబ్' అనిఉంటే, ఆ పేరును వినటానికే ఇష్టపడేవారు కాదు. ఎందుకంటే దాని అర్థం'యుద్ధం' అని. దానికి బదులు 'హసన్' అని పెట్టమని వాని తలిదండ్రులకు సూచించారు. అంటే 'మంచితనం' అని అర్థం. ప్రశాంతమైన నడవడికను అలవరచుకోవాలి అనే విషయాన్ని ప్రవక్తవారు చాలాబలంగా నమ్మేవారు. తన అనుయాయులు ప్రజలకు మంచి చేయాలని కాంక్షిస్తూ, వారికి శాంతి సందేశాన్ని మరియు ప్రగతి పథాన్ని ప్రబోధించేవారే తప్ప మరణకరమైన విచ్ఛిన్న కార్యాలను ఎన్నడూ బోధించలేదు.

## ప్రవక్తవారి నాయకత్వంలో సైనిక కార్యకలాపాలు

ఏ యుద్ధాలైతే ప్రవక్తవారి జీవితకాలంలో సంభవించాయో, అవి కేవలం

యాదృచ్ఛికం మరియు మినహాయింపు పరిస్థితులకు సంబంధించినవి మాత్రమే. ఈ యుద్ధాలు ప్రవక్త జీవితపు లక్ష్యంలో భాగం ఎంతమాత్రం కావు. అయినప్పటికీ చాలామంది ఆయన జీవిత చరిత్రను వివిధరకాలుగా వర్ణించారు. ఆయనగారిని శాంతిదూతగా పరిచయం చేయటానికి బదులు యుద్ధోన్మాదిగా ఆరోపించారు.

ఏ యుద్ధాలైతే ప్రవక్తవారి జీవితంలో జరిగాయో, అవి ఆనాటి అరబ్బు తెగలలో సర్వసాధారణంగా జరిగే యుద్ధాల వంటివే. ప్రవక్తవారి పుట్టుకకు పూర్వమే మదీనాకు చెందిన రెండు పెద్ద తెగల మధ్యన ఎల్లప్పుడూ యుద్ధ వాతావరణమే ఉండేది. ఈ యుద్ధం నూటఇరవై సంవత్సరాల వరకు కూడా కొనసాగి, సుమారు వేల మంది ఈ యుద్ధం వలన చనిపోయినట్లు చరిత్ర చెబుతుంది. ఇటువంటి వాటిలో 'బాత్' అనే యుద్ధం ప్రముఖమైనది. ఈ విషయం మనం(*Biography of the Prophet* by Ibn Ishaq) లో చూడగలం.

అరబ్బులు అనేక తెగలుగా, వర్గాలుగా విడిపోయి, ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం పోరాడుకుంటున్న సమయంలో ఋషీశ్వరుడైన ముహమ్మద్ జన్మించారు. ఈ తెగల, వర్గాల మధ్య పోట్లాటలు అతి చిన్నచిన్న విషయాలకు కూడా సర్వ సాధారణంగా జరిగేవి. ఈ విధమైన సంస్కృతి వల్ల ప్రవక్తవారి శిష్యులకు వారి ప్రత్యర్థులకు తరచుగా కొట్లాటలు జరిగేవి. ప్రవక్త జీవిత చరిత్రను రాసిన వారు వేటినైతే యుద్ధాలుగా చిత్రీకరించారో, వాస్తవానికి అవి చిన్నచిన్న కొట్లాటలుగా మనం చెప్పవచ్చు.

మానవజాతికి దైవ మార్గదర్శకత్వం అనే తన ఉధ్యమాన్ని ప్రవక్త వారు శాంతియుత పద్ధతిలోనే ప్రారంభించారు. ఎప్పుడైతే ప్రవక్తవారు తన సందేశాన్ని మక్కానగరంలో ప్రారంభించారో, అప్పుడు అతని ప్రత్యర్ధులు ప్రవక్తవారిని, అతని అనుచరులను తిరస్కరించటమే కాకుండా, వారిని పీడనకు కూడా గురిచేసారు. అయినప్పటికీ ప్రవక్తవారు తన పదమూడు సంవత్సరాల మక్కా జీవితంలో ఏవిధమైన హింసాయుత చర్యను కూడా చేపట్టలేదు. మక్యా నగరంలో అతని బోధనలన్నీ కూడా కేవలం ఓర్పు, సహనం, క్షమాగుణానికి సంబంధించినవే ఉండేవి.

దాదాపు మూడు సంవత్సరాలు ప్రవక్త ముహమ్మద్ వారు మరియు అతని సహచరులు సాంఘిక బహిష్కరణకు గురై, అరబ్బులు పెట్టే అనేక బాధలను సహనంతో ఎదుర్కొన్నారు. ఎప్పుడైతే ప్రవక్తవారిని హతమార్చాలని కుట్రలు ప్రారంభమయ్యాయో, అప్పుడు తన కొందరు సహచరులతో మదీనా పట్టణానికి నెమ్మదిగా జారుకున్నారు. మిగిలిన ఇతర సహచరులను కూడా ఇదేవిధంగా వలస వచ్చేయమని ప్రవక్తవారు ఆదేశించారు.

చివరకు మదీనాలో కూడా ప్రవక్తవారిని, అతని అనుచరులను వీరి ప్రత్యర్ధులు ప్రశాంతంగా ఉండనివ్వలేదు. వారిని బాధపెట్టడానికి ఎంతవరకు సాధ్యమో, అంతవరకు కూడా బాధించారు. అటువంటి సందర్భంలో ఈ క్రింది వాక్యాలు అవతరించాయి.

**“తమ వాగ్దానాలను భంగంచేస్తూ ఉన్నవారితో, సందేశహరుణ్ణి దేశం నుండి బహిష్కరించాలని నిర్ణయించుకున్నవారితో మీరు యుద్ధంచెయ్యరా? అతిక్రమణను ప్రారంభించింది వారే. మీరు వారికి భయపడుతున్నారా? మీరు గనుక విశ్వాసులే అయితే మీరు భయపడటానికి అల్లాహ్‌యే ఎక్కువ అర్హుడు” -9:13**

ఈ వాక్యం విశ్వాసులను పోరాడమని అనుమతిస్తుంది. అయితే ఇది షరతుతో కూడిన అనుమతి. ఆ షరతు ఏమిటంటే, ఎప్పుడైతే ప్రత్యర్థులు వీరిపై దాడి చేసారో, అప్పుడు మాత్రమే. ఈవిధమైన తిరుగుబాటు బద్ర్ మరియు ఉహద్ సంగ్రామాల్లోనే సంభవించింది.

ఈ యుద్ధాల తరువాత ఎప్పుడైతే ప్రత్యర్థులు పదివేల మంది సైనికులతో మదీనా వైపునకు రావటం గ్రహించారో, అప్పుడు ప్రవక్తవారు దీని నివారణ కోసం మదీనా బయట ఒక కందకాన్ని తవ్వించారు. తద్వారా యుద్ధం జరుగకుండా ఉండటానికి.

## ఋషీశ్వరుని ఉధ్యమం (MISSION)

ప్రవక్త వారు ప్రజలకు దైవ సందేశాన్ని అందించే ఒక ఉధ్యమం కోసం నియుక్తులై ఉన్నారు. ఒక సందేశ ఉధ్యమం విజయవంతం అవ్వాలంటే దానికి చుట్టుప్రక్కల శాంతి, సామరస్యపు వాతావరణం ఎంతైనా అవసరం. శాంతియుత వాతావరణం ఏర్పడాలంటే, కొంత మూల్యాన్ని చెల్లించాలి. ఆ మూల్యం ఏమిటంటే, సమస్త అడ్డంకులను పట్టుదలతో ఎదుర్కొంటూ,

సమస్యలను పట్టించుకోకుండా అవకాశాలను ఉపయోగించుకోవాలి. ప్రవక్త వారి ప్రత్యర్థులు ప్రతిచిన్న విషయానికి కూడా ప్రవక్తను, అతని అనుచరులను కూడా తమతో యుద్ధానికి తలపడేలా ప్రేరేపించేవారు. కాని ప్రవక్త మరియు అతని అనుయాయులు దైవ ప్రబోధమైన సహనాన్ని, ఓర్పును అనుసరించి యుద్ధ వాతావరణాన్ని నివారించేవారు. ఈ విషయాన్ని ఖురాన్ "వారు ఎప్పుడు యుద్ధాగ్నిని రాజేసినా, అప్పుడు సర్వేశ్వరుడు దానిని చల్లబరుస్తూనే ఉన్నాడు"-5:64

దీనికి సంబంధించి ఒక మంచి ఉదాహరణ హుదైబియా ఒప్పందం. ఈ ఒప్పందంలో ప్రవక్త మహనీయులు తన ప్రత్యర్థి పెట్టిన ప్రతి షరతునూ అంగీకరించారు. చివరకు ఈ ప్రత్యర్థులే ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. తరువాత వారే ప్రవక్తవారికి లొంగిపోవలసి వచ్చింది. ప్రవక్త మహనీయులు ఆ ప్రత్యర్థులు పెట్టిన హింసలను కనీసం నిందించకపోవటమే కాకుండా, వారందరికీ బహిరంగ క్షమాభిక్ష ప్రకటించేసారు. "వెళ్ళండి, మీరందరూ క్షమించబడ్డారు" అని.

## వాస్తవ కోణం

ఒకవేళ మనం ప్రవక్తవారి 23 సంవత్సరాల జీవితాన్ని గనుక నిష్పక్షపాతంగా పరిశీలించినట్లైతే, ఖచ్చితంగా ఆయనగారు శాంతిదూత అని చెప్పవచ్చు. అలాగే మనం ప్రవక్తవారు చేసిన యుద్ధాలను చరిత్రలో జరిగిన ఇతర యుద్ధాలతో పోల్చిచూసినట్లైతే ఆయన ఉధ్యమం అహింసాయుతమైన

ఉధ్యమం అని చెప్పవచ్చు. ప్రవక్తవారు చేసిన యుద్ధాలు కేవలం ఆత్మ రక్షణ మరియు అనివార్య కారణాల వల్ల జరిగిన యుద్ధాలే తప్ప దురాక్రమణ యుద్ధాలు మాత్రం కావు. చరిత్రలో జరిగిన యుద్ధాలతో పోలిస్తే ప్రవక్తవారి యుద్ధాలలో చనిపోయినవారి సంఖ్య అతి స్వల్పమైనదని చెప్పవచ్చు.

| యుద్ధం | సమయం | కాలవ్యవధి | ప్రాణనష్టం |
|---|---|---|---|
| 2వ ప్రపంచ యుద్ధం. | 1939-1945 | 6 సం॥లు | సుమారు 6మిలియన్లు |
| అమెరికా ప్రజా యుద్ధం | 1861-1865 | 4 సం॥లు | 5 లక్షలు |
| పానిపట్ యుద్ధం | 14 జనవరి 1761 | 1 రోజు | 1 లక్ష |
| గల్ఫ్ యుద్ధం | ఆగష్టు1990 ఫిబ్రవరి1991 | 7 నెలలు | 25 వేలు |
| ఇరాఖ్ యుద్ధం | మార్చి 2003 డిసెంబర్ 2011 | 8 1/2 నెలలు | 35 వేలు |
| బద్ర్, ఉహద్ హునైన్ యుద్ధం | 13 మార్చ్ 624 23 మార్చ్ 625 జనవరి 630 | 1 1/2 రోజులు | కేవలం 1,018 |

చరిత్రలో జరిగినటువంటి కొన్ని యుద్ధాలను మనం ఉదాహరణగా పోల్చి చూసినట్లైతే, ఆత్మరక్షణ కోసం ప్రవక్తవారు చేసిన యుద్ధాలు బద్ర్, ఉహద్ మరియు హునైన్ మాత్రమే. ఈ మూడు యుద్ధాలు జరిగిన కాలవ్యవధిని మనం లెక్కకట్టినట్లైతే కేవలం ఒకటిన్నర రోజు మాత్రమే. అలాగే వీటిలో మరణించినవారి సంఖ్య కేవలం ఒక వేయి పద్దెనిమిది మంది మాత్రమే.

ఋషీశ్వరుడైన ముహమ్మద్(స) వారి జీవిత పరమార్ధపు కారణం తెలియక పోవటంవల్ల ముస్లిం చరిత్రకారులు ఆనాటి సామాజిక సాంస్కృతిక విషయాల అవగాహనను విస్మరించి ఆయన జీవితాన్ని వక్రీకరించారు. దీనివలన వారి రచనలు ప్రవక్తవారిని యుద్ధపిపాసిగా చూపిస్తున్నాయి. మరోవైపు లౌకికవాద చరిత్రకారులు ప్రవక్తవారి జీవితాన్ని ఇంకొక కోణంలో వ్యాఖ్యానించటం ప్రారంభించారు. వీరు ప్రవక్తవారి జీవితంలో జరిగిన అతి ముఖ్యమైన ఎన్నో సంఘటనలను విస్మరించి, కేవలం అతికొద్ది మినహాయింపు ఘటనలనే వెండితెరపై చూపిస్తున్నారు. ఇంకా ఆయనను యుద్ధాల ప్రవక్తగా చిత్రీకరణ చేస్తున్నారు.

ఈ లౌకికవాద చరిత్రకారులు కూడా ప్రవక్తవారి జీవితాన్ని ముస్లిం సమాజానికి అతీతంగా చూడలేకపోతున్నారు. ఎందుకంటే, ఈనాటి అధికశాతం ముస్లిం సమాజం ఏ ఇస్లాం పేరుతోనైతే ఉగ్రవాదాన్ని నడుపుతుందో, అది ఇస్లాం ప్రవక్త ప్రబోధనల కారణంగానే నడుస్తుందని వారు భావించటమే. ప్రవక్తవారి సాధుపుంగపు జీవితం అతని వీరాభిమానులకు ఏదోఒక లోటుగా అనిపించింది. ఆనాటి గొప్పగొప్ప యుద్ధవీరులు, విజేతలు ఎవరైతే ఉన్నారో, వారిలో ఉన్న సౌర్యం, పౌరుషం, అహంకారం, దర్పంలాంటి మొదలైన గుణాలు ఈ ప్రవక్తవారిలో కనబడటంలేదు. కాబట్టి వీరాభిమాన చరిత్రకారులు తమ అభిమాన హీరోను ఒక యుద్ధవీరునిగా చూపించాలి భావించారు. ఎందుకంటే వారి దృష్టిలో ఇదే గొప్ప విషయం కాబట్టి.

ఏదిఏమైనప్పటికీ ఋషీశ్వరుడైన ముహమ్మద్‌ను ఏ దృశ్యంలోనైతే వీరు

చూపిస్తున్నారో అది కేవలం నిరాధార, స్వకల్పిత దృశ్యం మాత్రమే. వాస్తవానికి ఆయనగారు శాంతియుత వ్యక్తిత్వం. యుద్ధాల ద్వారా ప్రజలను వశం చేసుకున్న వ్యక్తి కాదు ఆయన. ప్రేమ, కారుణ్యాలతో వారి హృదయాలను గెలుచుకున్న మహోన్నత ఉపమాన వ్యక్తిత్వం ఆయనది. ఆయనగారి సందేశం ప్రజలను ఎంతో ప్రభావితం చేసి, ఒక క్రొత్త జీవితాన్ని ప్రసాదించింది.

**"విశ్వసించిన ప్రజలారా! అల్లాహ్ పిలుపునకూ, ఆయన ప్రవక్త పిలుపునకూ జవాబు పలకండి. ప్రవక్త మీకు జీవితాన్ని ప్రసాదించే దానివైపునకు మిమ్మల్ని పిలిచినప్పుడు." -8:24**

ఖురాన్‌గ్రంథ పరిజ్ఞానంతో గనుక మనం చూసినట్లైతే, ప్రవక్తవారి ఉద్యమం రాజులు మరియు చక్రవర్తులు చేపట్టే ఉద్యమం వంటిది కాదు. వీరి ఉద్యమాలు కేవలం యుద్ధాలు మరియు విజయాలకు మాత్రమే పరిమితం. కాని ఒక ప్రవక్త యొక్క ఉద్యమం ప్రజలపై తన పెత్తనాన్ని చెలాయించటం కాదుగాని, వారి ఆలోచనలను మార్చి, వారి హృదయాలను ఆధ్యాత్మికత వైపునకు మలచటం. ఇంకా వారు దివ్య పురుషులుగా మారటానికి కావలసిన దైవ విధేయతా జీవిత విధానాన్ని వారికి బోధించటం మాత్రమే.

ఈ విశ్లేషణ ద్వారా తేటతెల్లమైన విషయం ఏమిటంటే, ఋషీశ్వరుడైన ముహమ్మద్(స) కేవలం శాంతిదూత మాత్రమేగాని, హింసావాది ఎంతమాత్రం కాదని. దీనినిబట్టి ఎవరైతే ప్రవక్తవారి జీవిత చరిత్రను రాసిన వీరాభిమాన ముస్లిం చరిత్ర లేఖకుల మరియు పరిమిత జ్ఞానం కలిగిన లౌకికవాద చరిత్ర లేఖకుల లేఖలు అసమంజసమైనవని తేలిపోతుంది.

## చివరిగా

ఋషీశ్వరుడైన ముహమ్మద్(స) విషయంలో విశ్వవ్యాప్తంగాఉన్న కొందరు తత్వవేత్తల అభిప్రాయలను ఇక్కడ పొందుపరుస్తూ, నా ఈ చిరు కృషిని ముగించబోతున్నాను.

**సర్ జార్జ్ బెర్నార్డ్ షా:** నేను అతని (ముహమ్మద్ ప్రవక్త) జీవిత చరిత్రను అధ్యయనం చేసాను. అతను ఒక మహోన్నతవ్యక్తిత్వం గలవారు. నా దృష్టిలో ఆయన మానవజాతి రక్షకుడు.

**మహాత్మా గాంధీ:** ఈనాడు కోటానుకోట్ల హృదయాలను దోచుకున్న నిర్వివాదాంశ వ్యక్తి జీవితాన్ని గురించి తెలుసుకునే భాగ్యం నాకు లభించింది. ఆనాడు జీవిత పథంలో ఇస్లాం అనేది కత్తి ద్వారా విజయాన్ని సాధించలేదు అనే విషయం నాకు ఇప్పుడు మరింత వివరంగా తెలిసింది. కేవలం ప్రవక్తవారి ధృడమైన సాధుత్వం, గంభీరమైన మౌనం (సహనం), వాగ్దాన పాలన, స్నేహితుల మరియు అనుయాయుల పట్ల అచంచలమైన ప్రేమ, అతని వీరత్వం, నిర్భయత్వం, సర్వేశ్వరుని పట్ల, అతని ఉధ్యమం పట్ల తిరుగులేని నమ్మకం. కేవలం ఈవిధమైన ఆయుధాల ద్వారానే ఆయన ప్రతి అడ్డంకిని అధిగమించారే తప్ప భౌతికమైన ఖడ్గం ద్వారా మాత్రం కాదు.

**ఎడ్వర్డ్ గిబ్బన్ మరియు సైమన్ ఓక్లే:** ముహమ్మద్ తన జీవితంలో ఇంత మహోన్నత విజయాన్ని సాధించటానికిగల ప్రధాన కారణం కేవలం సంపూర్ణమైన నైతిక బలం మాత్రమే.

**అల్‌ఫాన్స్ డి లా మార్‌టైన్:** ఒకవేళ మహోన్నత లక్ష్యాన్ని, అంతంత మాత్రంగా ఉన్న సాధనాలను, ఆశ్చర్యపరిచే ఫలితాలను, ఈ మూడింటిని గనుక ఒకవ్యక్తిని మేధావి అని చెప్పటానికి గీటురాయిగా నిర్ణయిస్తే, అప్పుడు మరొక గొప్పవ్యక్తిని ముహమ్మద్‌తో సరిపోల్చటానికి ఎవరు సాహసించగలరు?

**మీకాయిల్ హార్ట్:** ఎవరైతే ప్రపంచంపై తమ ప్రభావాన్ని బలంగా వేసారో, అటువంటి వారి చిట్టాలో నేను ముహమ్మద్ పేరును ప్రధమ స్థానంలో ఉంచటం కొందరు పాఠకులకు ఆశ్చర్యం కలిగినా, ఇంకా ఎవరైనా నన్ను అడిగినా, నా సమాధానం ఏమిటంటే, చరిత్రలో ఈయన ఒక్కడే అత్యంత విజయవంతంగా ఇటు లౌకిక ప్రాతిపదికపై, అటు ధార్మిక ప్రాతిపదికపై తన ప్రభావాన్ని వేసిన వ్యక్తి అని.

**అనీబిసెంట్:** అరేబియాకు చెందిన ఈ గొప్ప ప్రవక్త జీవితాన్ని మరియు అతని నడవడికను అధ్యయనం చేస్తున్నవారెవరికైనా సరే, ఆయన ఏవిధంగా ప్రబోధించారో, ఏవిధంగా జీవించారో తెలిసివుంటే, అప్పుడు సర్వేశ్వరుని ఋషులైన అనేకులలో ఒకరైన ఈ ప్రవక్తపై గౌరవభావం తప్ప మరోవిధమైన ఆలోచనరాదు. ఏ విషయాలైతే నేను మీకు చెబుతున్నానో అవి చాలా మందికి తెలుసున్నప్పటికీ, నేను మరోసారి చెప్పేదేమిటంటే, ఎప్పుడైతే నేను వాటిని మరలా చదువుతానో, అప్పుడు ఒక క్రొత్త తరహా ప్రశంస, ఒక క్రొత్త రకం భక్తి ఆ అరేబియా బోధకునిపట్ల నాకు జనిస్తుంది.

**దివాన్ చంద్ శర్మ:** ముహమ్మద్ ఎంతో దయా హృదయులు, ఎవరైతే ఆయన ప్రక్కన ఉన్నారో, వారిని ఆయన ఎంతో ప్రభావితం చేసారు. దానిని వారు ఎంతమాత్రం మరువలేరు.

**సమాప్తం!**

ఈ అంశంపై వీడియో ప్రసంగం చూడగోరేవారు, ఈ క్రింది లింక్‌పై క్లిక్ చేయండి.

https://www.youtube.com/watch?v=z0RvkPqrZ5Y

'శాంతి దూత' అనే మౌలానా వహీదుద్దీన్ ఖాన్‌గారి రచన కోసం ఈ లింక్‌పై క్లిక్ చేయండి.
www.goodwordbooks.com

# మౌలానావారి తుది పలుకులు

"ఈ ప్రపంచంలో అతిగొప్ప విజయం ఏమిటంటే నీవు ఏఒక వ్యక్తిపై కూడా వీసమెత్తు ద్వేషభావం కూడా లేకుండా జీవించటమే. నీవు సంపూర్ణంగా సకరాత్మక భావంతో నిండినప్పుడే ఈ ప్రపంచాన్ని వీడాలి. ఇది నేను ఈ ప్రపంచంలో కనుగొన్న నా చివరి పరిశోధన."

-మౌలానా వహీదుద్దీన్ ఖాన్ (1925-2021)

# MAULANA WAHIDUDDIN KHAN
## English Books Free Download

**CPS INTERNATIONAL**

**Presenting Islam Relevant to the Modern Age**

WEBSITE: **WWW.CPSGLOBAL.ORG**

CONTACT US AT: **INFO@GLOBAL.ORG**

### DISCOVER GOD
By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTED OF GOD
4. MAN AND GOD
5. REMEMBRANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

### RELIGION AND SCIENCE
Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICE OF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5. THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

### SEARCH FOR TRUTH
Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

### ISLAMIC SPIRITUALITY
Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

### WISDOM OF LIFE
Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

**NAME OF BOOK**

1. THE QURAN TRANSLATION ( IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

**NAME OF BOOK**

1. 100 PRINCIPLES FORPURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMAD:THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMADPOCKET GUIDE

## REDISCOVER ISLAM

**Differentiate between Islam and Muslims**

**NAME OF BOOK**

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN:A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

**NAME OF BOOK**

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOROF THE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

**NAME OF BOOK**

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICALNTERPRETATION
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN BETWEEN ISLAM AND
3. THE SECRET OF ASUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING I IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

### God-Centred Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

### God-Centred Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

### God-Centred Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ:THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity


YouTube Channel
సత్యమేవ జయతే
TRUE WAY
సత్యమార్గం
మీ కొరకు అందిస్తుంది...
శాంతి మూర్తి
మౌలానా వహీదుద్దీన్ ఖాన్
పాఠాలు తెలుగులో
YouTube Channel TRUE WAY
More info@ 9704123001
పద్మశ్రీ మౌలానా వహీదుద్దీన్ ఖాన్
విశ్వవిఖ్యాత ఇస్లామీయ పండితులు
తత్వవేత్త, బహుగ్రంథ రచయిత
Peace Ambassidor